ప్రజాశక్తి
గురువారం 7 సెప్టెంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

రీ సర్వేలో పేర్లు తారుమారు



- ప్రభుత్వ భూముల్లో పెద్దలు పాగా
- కవగుంటలో కదులుతున్న అక్రమాల డొంక

బీరా దేవుడమ్మ పేరున ఉన్న పాస్‌పుస్తకం

కవగుంటలో గిరిజనులు కోల్పోయిన భూమి

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం రెవెన్యూ డివిజన్, రావికమతం మండలం కవగుంటలో జరిగిన భూముల రీ సర్వేలో అనేక లోపాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయి. రీ సర్వేలో కొంతమంది డి పట్టాదారుల పేర్లు తొలగించగా, గతంలో డి పట్టాలు పొందనివారిపేర ప్రభుత్వ భూమి అసైన్ చేసినట్లు రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో నమోదుచేశారు. కవగుంటలోని ప్రభుత్వ భూములు నచ్చిన వారిపేర రాసేశారు. గతంలో డి పట్టాలు పొంది సాగులోనున్న పేదల పేర్లు రికార్డులో కన్పించకపోవడంతో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

కవగుంటకు చెందిన సిద్దా లక్ష్మికి సర్వే నెంబర్ 63-7లో 34 సెంట్లు ప్రభుత్వం డి పట్టా మంజూరుచేసింది. ఈ భూమిలోని పది సెంట్లలో వరి పంట పండిస్తుండగా, మిగిలిన భూమిలో జీడితోట వేసుకున్నారు. రీ సర్వే తరువాత ఈ సర్వే నెంబర్‌లో హక్కుదారు, అనుభవదారైన లక్ష్మి పేరు నమోదుచేయకుండా, రికార్డులో గయ్యాలి అని రాశారు. అడిగిన కాగితాలు ఇచ్చిన తరువాత మాకేమీ కాగితాలు ఇవ్వలేదని లక్ష్మి వాపోయింది.

దాదాపు 50 ఏళ్ల క్రితం బీరా పరశురాం తండ్రి సింహాచలం పేరిట 54 సెంట్లులో ప్రభుత్వం డి పట్టా ఇచ్చింది. ఈ భూమిలో కొంతభాగం జీడితోట పెంచుకోగా, కొంత భూమిలో పరశురాం కుటుంబ సభ్యులు వరి పండిస్తున్నారు. 2013 డిసెంబరు 19న పశురాం పేర సర్వే నెంబర్ 62-26లో 91 సెంట్లు, ఇతని భార్య దేముడమ్మ పేర సర్వే నెంబరు 62-29లో 1.22 సెంట్లు భూమి ప్రభుత్వం అసైన్ చేసింది. వీరి ఇరువురి పేర పట్టాదారు పుస్తకం మిగతా 2లో..

స్నాతకోత్సవాన్ని వాయిదా వేయాలి

-వీసీని రీకాల్ చేయాలి

-రౌండ్ టేబుల్ సమావేశంలో పార్టీలు, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చెల్లని రిజిస్ట్రార్ సంతకంతో జరుగుతున్న స్నాతకోత్సవాన్ని తక్షణమే వాయిదా వేయాలని ఆంధ్రా యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పూర్వ విద్యార్థుల సమాఖ్య డిమాండ్ చేసింది. బుధవారం నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రా యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలు అన్యాయాలపై పలువురు మేధావులు, బాధితులతో కలిసి ప్రత్యేకంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్, టిడిపి నగర పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా స్నాతకోత్సవం నిర్వహిస్తున్న ఏయు వీసీ ప్రసాద్‌రెడ్డిని వెంటనే రీ కాల్ చేసి ఆంధ్రా యూనివర్సిటీ పరిరక్షించాలని కోరారు. ఉన్నత న్యాయస్థానం అడ్మిషన్ నిలుపుదల చేసిన పరిశోధక విద్యార్థులకు పీహెచ్డీ డిగ్రీల ప్రదానం చేస్తున్న ఎయు యాజమాన్యంపై, అధికారులపై తక్షణమే కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. 1400 పిహెచ్‌డిల అమ్మకాల మీద మిగతా 2లో..

విశాఖపట్నం-కిరండూల్ ప్యాసింజర్ రద్దు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వాల్తేరు డివిజన్‌లోని కొత్తవలస-కోరాపుట్ సెక్షన్ మీదుగా గోరాపూర్-అరకు-శిమిలిగూడ స్టేషన్ల మధ్య భద్రతా సంబంధిత ఆధునికీకరణ పనుల కారణంగా 08551 విశాఖపట్నం-కిరండూల్ రైలును ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు, 08552 కిరండూల్-విశాఖపట్నం రైలును ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు రద్దుచేశారు. మార్పులను గమనించాలని రైల్వే అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

రీ సర్వేలో పేర్లు తారుమారు

రెవెన్యూ అధికారులు మంజూరుచేశారు. రీ సర్వేలో డి పట్టా పొందిన ముగ్గిరి పేర్లు లేవు. ప్రభుత్వ భూమి తప్ప సొంత భూమి సెంటు కూడాలేదని పరశ రాం తెలిపాడు. జెరాక్స్ పేపర్లు అడిగితే ఇచ్చామని, తరువాత మాకెవరూ ఏమీ చెప్పలేదని తెలిపాడు.

డి పట్టాలు పొందిన వారి పేర్లు రికార్డులో నమోదుచేయని రెవెన్యూ సిబ్బంది, గతంలో డి పట్టాలు పొందిన కొంతమంది పెద్దలు, పలుకుబడికల్గిన వారి పేర్లను డి పట్టా పొందిన వారిగా రికార్డులో ఎక్కించారు.

సర్వే నెంబర్ 89-48లో ఎల్‌పి నెంబరు 1428లో కిల్లా అచ్చియ్యమ్మ పేరిట 0.312 సెంట్లు, సర్వే నెంబర్ 89-49లో ఎల్‌పి నెంబర్ 1432లో కిల్లా రాజులమ్మ పేరిట 0.428 సెంట్లు నమోదుచేశారు. సిద్ధా నాగేశ్వరరావు పేరిట సర్వే నెంబర్ 89-50లో ఎల్‌పి నెంబరు 533లో 0.087 సెంట్లు, సర్వే నెంబర్ 89-52లో ఎల్‌పి నెంబరు 725లో 0.127 సెంట్లు, సర్వే నెంబర్ 89-8లో ఎల్‌పి నెంబరు 728లో 0.187 సెంట్లు, సర్వే నెంబర్ 89-50లో ఎల్‌పి నెంబర్ 752లో 1.26 సెంట్లు అసైన్ చేసినట్లు రికార్డులో ఉంది. సర్వే నెంబరు 89-52లో ఎల్‌పి నెంబరు 1539లో దాసరి వరహాలు పేరిట 0.742 సెంట్లు, సర్వే నెంబరు 89-8లో ఎల్‌పి నెంబరు 1446లో దాసరి సూర్యకుమారి పేరిట 0.582 సెంట్లు నమోదుచేశారు. వీరికి డి పట్టాలు ఇవ్వకుండానే ప్రభుత్వ భూమి అసైన్ చేసినట్లు రికార్డులో రాశారని గ్రామస్తులు చెబుతున్నారు.

లోపాలు సరిచేస్తాం

కవగుంటలో జరిగిన రీ సర్వే లోపాలను పరిశీలించి సరిచేస్తాం. కావాలని తప్పులుచేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. తహశీల్దార్‌తో విచారణ చేపడతాం. డి పట్టాలు పొందిన పేదలకు అన్యాయం జరగకుండా చూస్తాం. కార్డులో నమోదుచేస్తాం.

హెచ్‌వి.జయరాం,
ఆర్‌డిఓ, నర్సీపట్నం

గిరిజనుల పేర్లు రికార్డుల్లో నమోదు చేయాలి

గిరిజనుల సాగులోని భూములను ఇతరుల పేరిట రికార్డుల్లో నమోదుచేయడం సరికాదు. నమోదుచేసిన పేర్లను రికార్డుల నుంచి తొలగించి, గిరిజనుల పేరిట నమోదుచేయాలి. గిరిజనుల భూముల్లో ఆక్రమణలు తొలగించి, గిరిజనులకు భూమి అప్పగించి, పాస్ పుస్తకాలు జారీచేయాలి. కవగుంట భూముల రీ సర్వేలో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ చేపట్టాలి. గిరిజనులు, పేదలకు న్యాయం చేయాలి. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. డి పట్టాలో పేర్కొన్న విస్తీర్ణం, లబ్ధిదారుల పేర్లను రికార్డుల్లో నమోదుచేయాలి.

కె.గోవిందరావు,
సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు

స్నాతకోత్సవాన్ని వాయిదా వేయాలి

సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, ఉద్యోగ విరమణ వయస్సు 65ఏళ్ళు దాటినా రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్న ప్రొఫెసర్ వడ్డాది కృష్ణమోహన్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ పేరిట వ్యక్తిగత ప్రతిష్ట, పలుకుబడిని పెంచుకోవడానికి ఎయు భూములు, భవనాలను ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేసిన వీసీ ప్రసాదరెడ్డి మీద విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షులు ఆచార్య కోటి జాన్, సిపిఎం నాయకులు జ్యోతీశ్వరరావు, సిపిఐ నాయకులు పైడిరాజు ఆమ్ ఆద్మీ నాయకులు శీతల్, కాంగ్రెస్ నాయకులు గంప గోవింద్, విదశం ఐక్యవేదిక కన్వీనర్ బూసి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా ప్రియదర్శిని స్టేడియం అభివృద్ధికి ప్రణాళికలు

జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖ) : దక్షిణ నియోజకవర్గంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్‌వర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, పాత పోస్ట్ ఆఫీస్ తదితర ప్రాంతాలలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం ఆధునీకరణకు చర్యలు చేపడతామని, స్టేడియంలో ఉన్న భవనం ఆధునీకరణకు అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. స్టేడియంలో పారిశుధ్యం లోపించిందని, భవనాలు, గ్యాలరీలోనూ పిచ్చి మొక్కలు అధికంగా ఉన్నాయని, వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. స్టేడియంలో ఆర్వో ప్లాంట్‌తో పాటు, మెకానికల్ విభాగానికి చెందిన వ్యర్థాలు అధికంగా

స్టేడియంలో పరిశీలిస్తున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

ఉన్నాయని వాటిని మెకానికల్ విభాగానికి అప్పజెప్పాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు.

అనంతరం పాత పోస్ట్ ఆఫీస్ ప్రాంతాన్ని సందర్శించి క్వీన్ విక్టరీ విగ్రహాన్ని ఆధునీకరించాలని, పాత పోస్ట్ ఆఫీస్ వద్ద 80 అడుగులు లేదా 100 అడుగుల రోడ్డు విస్తరణ చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

పాత పోస్ట్ ఆఫీస్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలని, పాత రిజిస్ట్రేషన్ ఆఫీసు మనుగడలో లేనందున దాని స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజినీరు సత్యనారాయణరాజు, వినయ్‌కుమార్, కార్యనిర్వాహక ఇంజినీర్లు సంతోష్, సుధాకర్, ఎసిపి వినయ్, క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు గోవిందనాథ్ రెడ్డి, ఎస్-ఎస్ఆర్‌కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీమియం ఇ-స్కూటర్ బాగస్ సీ 12 ఐ ఎక్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : పట్టణ రవాణాలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్న ఒక వినూత్న స్కూటర్ బాగస్ సీ 12 ఐ ఎక్స్‌ను బుధవారం మద్దిలపాలెంలోని కార్యాలయంలో సంస్థ ప్రతినిధి హేమంత్ కబ్రా ఆవిష్కరించారు. బాగస్ సీ 12 ఐ మాక్స్ ప్రారంభించిన మూడు నెలల్లోనే 6000 మంది కస్టమర్లను ఆకర్షించినట్లు ఆయన తెలిపారు. సీ12 ఐ ఎక్స్ అనేది సీ12 సిరీస్‌కు ఒక ఆకర్షణీయ జోడింపుగా రూపుదిద్దుకుందన్నారు. రూ.99,999 (ఎక్స్-షోరూమ్) పోటీదాయక ప్రారంభ ధరతో, మొబిలిటీ భవిష్యత్తును రైడర్లను ఆహ్వానిస్తోందని చెప్పారు.

రియల్‌మీ కొత్త ఆవిష్కరణలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ రియల్‌మీ, రియల్‌మీ నార్జో 60ఎక్స్ 5జి, రియల్‌మీ బడ్స్ టి300ను నగరంలోని ఒక హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రియల్ మీ ప్రతినిధి మాట్లాడుతూ, 5జి స్పీడ్ ఫ్రొంటియర్ యువత ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఇది నెక్స్ట్-జెన్ టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలుస్తుందని చెప్పారు. రియల్‌మీ బడ్స్ టి300 అత్యాధునిక డిజైన్, అసాధారణమైన సౌండ్ క్వాలిటీతో తయారైందని తెలిపారు. వినియోగదారులకు మునుపెన్నడూ లేని విధంగా ఆడియో అనుభూతిని అందిస్తుందన్నారు. రియల్ మీ నార్జో 60 ఎక్స్ 5జి రూ.12,999, బడ్స్ టి రూ.2299 ధరలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

అలెక్సా, స్మార్ట్ హోం కాంబోపై రాయితీ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : అమెజాన్ స్మార్ట్ హోమ్‌డేస్‌లో భాగంగా కస్టమర్లు అమెజాన్ ఈకో స్మార్ట్ స్పీకర్లను, అలెక్సా స్మార్ట్ హోమ్ ఉత్పత్తులను తగ్గింపులతో పొందవచ్చని అలెక్సా ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రతినిధి రాయ్ తెలిపారు. నగరంలోని ఒక హోటల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన వివరాలు వెల్లడించారు.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.402/2023 in O.S.458/2023

Between:
Sri Rakesh Kumar Majumdar
...Petitioner/Plaintiff
And:
Smt. Kalla Bhagyasri & another
...Respondents/Defendants

NOTICE

To,
R-2: Sri Nirmal Kumar Mujundar,
S/o. late Upendranath Mujundar,
Hindu, aged about 66 years,
R/at D.No.36-94-297/14,
Jagjeevan Nagar,
Old Government Hospital,
Kancharapalem, Visakhapatnam.

Whereas the above named petitioner/plaintiff has filed the above I.A.402/2023 against you to amend the plaint pleadings. You are hereby summoned to appear in the Court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the said IAs on the day to **15-09-2023 at 10:30 A.M** in the forenoon and to answer the claim and at day fixed for your appearance for the final disposal of the said IA. Take notice that in default of your appearance on that day and hour before mentioned, the IA will be heard and determined in your absence.

M. VENKATA RAMANA
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.332 / 2022 in O.S. 36 / 2013

Between:
Dogiparthi Ramesh Babu
& another ...Petitioners/Plaintiffs
And
Penumatcha Satyanarayana Raju
& others
...Respondents/Defendants

NOTICE

To,
Proposed Respondent/ Defendant:
R-9: B. Srinu, S/o. not know,
Hindu, aged 51 years,
R/at D.No.53-11-23,
Maddilapalem, Visakhapatnam-13.

Please take notice that the above named petitioners/plaintiffs has instituted the above I.A against you and the matter stands posted to **12-09-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **12-09-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

D. RAMESH,
P. NARASINGA RAO &
S.S. VASU
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 30 /2023

Between:
State Bank of India,
SME Centre,
Maharanipeta, Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
And:
Kukkala Ramesh ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Kukkala Ramesh,
S/o. K. Mutyala Rao,
Hindu, aged 47 years,
R/at D.No.24-109-25/2,
Chinagantyada,
Behind More Super Market,
Kanithi Road,
Visakhapatnam-530026.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of loan amount with subsequent interest and costs and other reliefs. You are hereby summoned to appear in the above Court in person or through a Pleader duly instructed, and the matter stands posted to **29-09-2023 at 10:30 A.M** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
Smt. **L.V. RAMANI,**
Advocate, Visakhapatnam.

మహారాజశ్రీ చోడవరం 9వ అదనపు జిల్లా మరియు సెషన్సు జడ్జి వారి కోర్టులో
I.A.No. 18/2019 in O.S.No. 156/2013

బుడ్డా శ్రీనివాసరావు . . . పిటిషినరు / వాది
మరియు:
కిల్లి జగ్గారావు వగైరాలు
. . . రెస్పాండెంట్లు / ప్రతివాదులు

నోటీసు

24 టు 26 రెస్పాండెంట్లుకు:
24. గూనూరు శ్రీకాంత్, తండ్రి లేటు వెంకట సత్యనారాయణ (తండ్రి సింహాచలం)
25. గూనూరు లక్ష్మి, తండ్రి లేటు వెంకట సత్యనారాయణ (తండ్రి సింహాచలం)
26. గూనూరు ప్రశాంతి, తండ్రి లేటు వెంకట సత్యనారాయణ (తండ్రి సింహాచలం)
జ్న ముగ్గురు నివాసం పాత లైబ్రరీ ఎదురుగా, లక్ష్మమ్మ గుడికి ఉత్తరదిశను గల ఇంటిలో, పెద వెలమవీధి, చోడవరం గ్రామం మరియు మండలం, అనకాపల్లి జిల్లా.

పైనెంబరు పిటిషినులో పిటిషినరు/వాది మిమ్ములను పై దావాలో 24,25,26 ప్రతివాదులుగా చేర్చమని పై నెంబరు పిటిషను దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషను తే:29-09-2023దీకి వాయిదా అయివున్నది. కావున సదరు పిటిషను వాయిదా నాడు పైకోర్టులో **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఎట్టి ఆక్షేపణలు ఉన్నయెడల, తెలియజేసుకొనవలెను. లేనియెడల పై పిటిషను మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

కె.భాస్కర్‌దాస్
పిటిషనరు / వాది తరపు వకీలు
సెల్: 9440042677
చోడవరం
తే:6-9-2023

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I A 518/2020 IN O.S. No. 270 /2020

Between:
Boddepalli Simhadri
... Petitioners
And:
The District Collector and Others
... Respondents

NOTICE

To,
Sri Lakshmi Priya Estate Pvt Ltd.,
Represented by its Director
Sri Ganni Veeranjaneyulu,
S/o Satyanarayana,
0/at Plot no 12,
Vijayanagar Palace Layout,
Pedawaltair,
Visakhapatnam.

Please take notice that the above named petitioner filed a petition against you in IA 518/2020 in OS 270/2020 and the matter stands posted to **12-10-2023.** on that day you are personally or through an advocate attend before the Honourable court at 10:30 AM failing which the matter will be decided exparte in your absence.

M RAMA MANOHARI
Advocate
Adarshnagar,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
O.S. No. 270 /2020

Between:
Boddepalli Simhadri
... Plaintiffs
And:
The District Collector and Others
... Defendants

NOTICE

To,
Sri Lakshmi Priya Estate Pvt Ltd.,
Represented by its Director
Sri Ganni Veeranjaneyulu,
S/o Satyanarayana,
0/at Plot no 12,
Vijayanagar Palace Layout,
Pedawaltair,
Visakhapatnam.

Please take notice that the above named plaintiff filed the suit against you in OS 270/2020 and the matter stands posted to **12-10-2023.** on that day you are personally or through an advocate attend before the Honourable court at **10-30 AM** failing which the matter will be decided exparte in your absence.

M RAMA MANOHARI
Advocate
Adarshnagar,
Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.No. 74 / 2023

Between:
Sri Mudunuri Koti Venkata
Ramabhadra Raju ... Plaintiff
And:
1. Smt Talupula Nayanamma
2. Sri Talupula Appalanaidu
3. Sri Talupula Sriniva @ Srinu
... Defendants

NOTICE

To,
DEFENDANTS;
1. Smt. Talupula Nayanamma
W/o. Late Rama Swamy,
Kummari Veedhi, Bheemunipatnam,
Visakhapatnam.
2. Smt. Talupula Appala Naidu
S/o. Late Rama Swamy, -do-
3. Smt. Talupula Srinivas & Srinu
S/o. Appalanaidu, -do-

Please take noitce that the above numbered suit was filed against you and in which the Honourable Court Ordered notice to you for your appearance on 03-10-2023. Therefore, all of you are required to attend before the Honourable Principal Senior Civil Judge Court at Visakhapatnam on 03-10-2023 by 10-30 A.M. without fail, either personally or through an advocate. Failing which the matter will be decided in your absence.

(By the Order of the Court)
K.GOPALA KRISHNA
S.CHINNA RAO
Advocates, 18-97, GF,
Annapuram Arcade Main Road,
Prahaladapuram, Visakhapatnam.
Cell : 9849138383, 9030929378

IN THE HIGH COURT OF JUDICATURE AT MADRAS
(Ordinary Original Jurisdiction)
Application No.2735 of 2021
in Tr.C.S. No. 457 of 1995

Union of India, Represented by the Deputy Salt Commissioner, Chennai
... Applicant/Plaintiff
-VS-
Isanya Sivachariar Mutt, Rep. by its Trustees, and 84 others
.. Respondents/Defendants

Notice to :
1. B.Arumugam, Residing at House No. 49-33-6, Ramakrishna Nagar, Visakapattnam-530 016. A.P.State
(73rd Respondent)

Please take notice that the above mentioned case is coming up for hearing before the Hon'ble High Court of Madras on 14.09.2023 at 10:30 AM. Hence, make yourself convenient to appear before the Hon'ble Court on 14.09.2023 at 10:30 AM either in person or through your counsel failing which the matter will be decided by the Hon'ble Court in your absence.

V.Chandrasekaran
Counsel for Applicant/ Plaintiff

వియత్నాం హంగ్‌బంగ్ వర్సిటీతో గీతం ఎంఒయు

బోధన, పరిశోధనలలో సంయుక్త అధ్యయనాలు

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న రెండు వర్సిటీల ప్రతినిధులు

ప్రజాశక్తి- మధురవాడ: వియత్నాంలో ప్రముఖ వర్సిటీల్లో ఒకటైన హంగ్‌బంగ్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, హంగ్‌బంగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అంతర్జాతీయ వ్యవహారాల ఉపాధ్యక్షుడు నయాన్ గాక్‌టాన్ సమక్షంలో బుధవారం అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. హంగ్‌బంగ్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం వైద్య కళాశాల డీన్ డాక్టర్ నయాన్ తన్వడక్, అంతర్జాతీయ విద్యావిభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఉతిపునాగ్, ప్రత్యేక అధికారి లీహోక్వాక్‌హేన్‌లతో కూడిన బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని వైద్యవిభాగాలను, మూర్తి పరిశోధనశాలను సందర్శించింది.

ఈ సందర్భంగా గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనలకు గీతంలో అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. అంతర్జాతీయంగా పేరొందిన వర్సిటీలతో సంయుక్త భాగస్వామ్యాల ద్వారా నూతన బోధనాంశాలను తీసుకురావచ్చన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్‌పి.రావు, జిమ్‌సర్ ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ పాల్గొన్నారు. కాగా రెండు విశ్వవిద్యాలయాల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా విశ్వవిద్యాలయాలు బోధన, పరిశోధనలతో పాటు సంయుక్తంగా సదస్సులు, వర్క్‌షాప్‌లు, స్వల్పకాలిక కోర్సులు నిర్వహించనున్నాయని గీతం అంతర్జాతీయ విద్యావిభాగం డైరెక్టర్ డాక్టర్ కెపి.కిషన్ వెల్లడించారు.

మహాశక్తి పథకాలపై విస్తృత ప్రచారం

మేనిఫెస్టో పథకాల గురించి వివరిస్తున్న మాలి నాయుడు

ప్రజాశక్తి -ములగాడ : టిడిపి మినీ మేనిఫెస్టోలోని మహాశక్తి పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆదేశాల మేరకు. బుధవారం వార్డు అధ్యక్షుడు మాలినాయుడు ఆధ్వర్యంలో గుడివాడ అప్పన్న కాలనీ, అల్లూరి సీతారామరాజు కాలనీల్లో ఇంటింటా సందర్శించి, మహాశక్తిలోని ఆడబిడ్డ నిధి, తల్లికివందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు,ఉచిత ఆర్‌టిసి ప్రయాణం వంటి హామీలపై ప్రజలకు వివరించారు. తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు లాలం లావణ్య, ఉపాధ్యక్షురాలు అనూష, వార్డు మహిళా అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి రవణమ్మ, జోగిబాబు, చైతన్య ,శ్రీధర్, దుర్గారావు, కామరాజు, నర్సింగరావు, పిలక వాసు, దిలీప్, కోరిబిల్లి రాము, గంగాధర్, డొప్పు సన్యాసిరావు, సేనాపతి రాము, అప్పన్న, నాయుడు, శ్రీను, లక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

మహిళలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి- గోపాలపట్నం : విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సమక్షంలో జివిఎంసి 90వ వార్డు చెందిన కాకానినగర్ , విమాననగర్ ప్రాంతాలకు చెందిన పలువురు మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఎమ్మెల్యే గణబాబు ఆహ్వానించారు.90వ వార్డు టిడిపి అధ్యక్షుడు యలమంచిలి ప్రసాద్, మంద మేరీ, వసంత, కృష్ణవేణి, మంగవాణి, రాధ, గౌతమి, పార్వతి, శుభ, హేమ, శ్యామలత రాము, మణికుమారి, సత్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు

కేన్సర్ బాధితునికి 'జై జవాన్' ఆర్థిక సాయం

బాలుని తల్లిదండ్రులకు సాయం అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

ప్రజాశక్తి -ఆనందపురం : గత కొన్నాళ్లుగా కేన్సర్‌తో బాధపడుతున్న ఆనందపురం గ్రామం 24 కాలనీకి చెందిన అవల బాలాజీ(4) అనే బాలునికి దాతల సాయంతో సమకూరిన రూ.66వేలు ఆర్థికసాయాన్ని జైజవాన్ ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. నగరంలోని మహాత్మాగాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుని తల్లిదండ్రులకు సాయాన్ని అందజేశారు. కేన్సర్ బాధిత బాలుని తల్లిదండ్రులు దుర్గాప్రసాద్, భవానీ తమబిడ్డ వైద్యానికి ఆర్థికసాయం కోసం జైజవాన్ ఫౌండేషన్‌ను సంప్రదించగా, ఫౌండేషన్ వైస్‌ప్రెసిడెంట్ మడసల శ్రీను ఫోనుపే నెంబరు 9052782447కు సోషల్ మీడియాలో సాయం అర్థించగా, దాతలు స్పందించి రూ.66వేలు అందజేశారు. ఆ మొత్తాన్ని బుధవారం ఆసుపత్రికి వెళ్లి బాలుని తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, కోశాధికారి కుప్ప రామలక్ష్మి,సెక్రెటరీ ముడసల కార్తిక్, జనరల్ సెక్రెటరీ ఇమంది శ్రీను, సభ్యులు అప్పారావు, శ్రీను, లోకేష్, ఆనంద్, రాజు, సాయి, వంశీ, శ్రీను, గణేష్ పాల్గొన్నారు

ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

బాధితునికి ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీ, పాండురంగపురంలలో ఆదివారం రాత్రి ఇంటి శ్లాబ్ పైపెచ్చులు పడిన గాయపడిన దంపతులకు స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆర్థికసాయం అందించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, స్థానిక వార్డు అధ్యక్షుడు పొత్రకండ ధర్మారావు ద్వారా బాధితులకు ఎండి అలీష్‌కు రూ.ఐదు వేల ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు. వార్డు టిడిపి ఇన్‌ఛార్జి తురకపూడి బాలస్వామి, సుధాకర్, శ్రీనివాసరావు, సూరిబాబు, బేగం పాల్గొన్నారు.

విద్యార్థులకు హిందీ పరీక్ష హాల్‌టిక్కెట్లు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీల్లో జరుగనున్న హిందీ పరీక్షల హాల్‌టిక్కెట్లను బుధవారం భీమిలిలో అందజేశారు. హిందీ ప్రాథమిక, మాధ్యమిక పరిచయ్ పరీక్షలకు 100 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ప్రేమీ మండలి గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు కెవిఎస్‌ఆర్.కృష్ణారావు పాల్గొన్నారు

14 నుంచి అన్నసమారాధన

ప్రజాశక్తి- భీమునిపట్నం : స్థానిక వీరాంజనేయ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి డిసెంబర్ 28 వరకు నిర్వహించనున్న అన్నసమారాధన కరపత్రాన్ని బుధవారం భీమిలిలో సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొమ్మినేని ఎర్రినాయుడు, ప్రధాన కార్యదర్శి మొకర నరసింగరావు, కోశాధికారి పిల్లి శ్రీను, ఉపాధ్యక్షులు కదిరి జగన్నాథం, ముఖ్య సలహాదారు గుగ్గిళ్ల సాయి, నరసింగరావు, పి చంటి మహేష్ పాల్గొన్నారు.

అధికారులు చేసిన సేవలే శాశ్వతం

అధికారులను సత్కరిస్తున్న పరిశ్రమల యజమానులు

ప్రజాశక్తి -గాజువాక : విధి నిర్వహణలో అధికారులు చేసిన సేవలే శాశ్వతంగా గుర్తుంటాయని గాజువాక ఆటోనగర్‌కు చెందిన వివిధ పరిశ్రమ యజమానులు అన్నారు. ఐలా, వసవా, పివా ఆధ్వర్యంలో గాజువాక ఐల కార్యాలయంలో ఇటీవల బదిలీ అయిన సూర్యనారాయణకు, అలాగే ఐలా జోనల్ కమిషనర్‌గా కొత్తగా బాధ్యతలు తీసుకున్న జైచంద్రన్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఐలా చైర్మన్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, ఐలా జోనల్ కమిషనర్‌గా సూర్యనారాయణ హయంలో పరిశ్రమలకు ఎంతగానో దోహదపడ్డారన్నారు. విశేష అనుభవం ఉన్న కొత్త చైర్మన్ జైచంద్రన్ ఆధ్వర్యంలో పరిశ్రమలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాసవ అధ్యక్షులు పాండురంగ ప్రసాదరావు మాట్లాడుతూ, పెంచిన పన్నులు, ఇతర సమస్యలపై సూర్యనారాయణ స్పందించిన తీరును అభినందించారు. ఐలా సెక్రెటరీ చీకటి సత్యనారాయణ మాట్లాడుతూ, ఆటోనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ఇటీవల జరిగిన డిఐసి సమావేశంలో కలెక్టర్ స్పందించారని, త్వరలో ఇది పూర్తికానుందన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

వేతన ఒప్పందం అమలుకు చొరవ చూపాలి

ప్రజాశక్తి- గాజువాక : వేతన ఒప్పందం అమలుకు ఇన్‌ఛార్జి సిజిఎం (వర్క్స్) ఎన్‌వి.స్వామి చొరవ చూపాలని ఇంటక్ నేతలు కోరారు. స్టీల్ ఇంటక్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి సిజిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. వేతన ఒప్పందం అమలుతోపాటు బిఎఫ్3 త్వరగా ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఫ్యాక్టరీని లాభాలబాటలో నడిపేందుకు కార్మికుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. సిజిఎం స్వామి స్పందిస్తూ, ఫ్యాక్టరీలో చిన్నసమస్యలున్నా, ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు కార్మికులంతా సహకరించాలని కోరారు.కార్యక్రమంలో బిఎంకె నాయక్, పివి.రమణమూర్తి, ఎస్‌ఎ. నాయుడు, నారాయణరావు, మింది. దేముడు, కొమ్ము ప్రసాద్, పైడి కొండలరావు, ప్రభాకరరెడ్డి, నర్సింగరావు, బాలాస్వామి, కోటేశ్వరరావు, దిండి మోహన్, నగేష్, సుబ్బారావు, శ్రీనివాసరావు, బి.మధు పాల్గొన్నారు.

8న బహిరంగసభ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్ ధరలు, విద్యుత్ చార్జీలు, బస్ చార్జీల పేరుతో సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నాయని, ఓట్ల కోసం ఖాతాల్లో డబ్బు వేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ విమర్శించారు. బ్యాంక్ కాలనీ వద్ద బుధవారం సిపిఐ ప్రచార బస్సు జాతా ముగింపు బహిరంగసభ గోడపత్రికలను విడుదల చేసారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ, గ్రామాల్లో అభివృద్ధి లేక సర్పంచులకు కన్నీరు పెట్టిస్తున్నా రన్నారు. 8న తిరుపతిలో భారీ ర్యాలీ ఊరేగింపు తో బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, టౌన్ కార్యదర్శి జి.గురుబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర, అప్పారావు పాల్గొన్నారు

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి - కోటవురట్ల : మండలంలో గొట్లువాడ, పందూరు గ్రామ నదీ పరివాహక ప్రాంతంలో అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను స్థానిక పోలీసులు బుధవారం పట్టుకుని స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నారాయణరావు మాట్లాడుతూ, ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణాను చేసినట్లయితే ఉపేక్షించేది లేదని, కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

రోడ్డు విస్తరణపై జిఒ విడుదల

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:నర్సీపట్నం అబీద్ సెంటర్ నుండి పెదబొడ్డేపల్లి మధుం వరకూ రోడ్డు విస్తరణకు సీఎంఓ ఆదేశాలు వచ్చాయని మున్సిపల్ పాలకవర్గం తెలియజేసింది. బుధవారం స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జీవో కాపీని విడుదల చేసారు. రోడ్డు విస్తరణకు భవన యజమానులు వ్యతిరేకిస్తూ కోర్టులో కేసులు వేయడంతో పురపాలక సంఘం అధికారులు సీఎం ఓ అధికారులను సంప్రదించిన విషయం విధితమే. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణకు సంబంధించి 107 మంది భవన యజమానులు టిడిఆర్ బాండ్లకు ఆమోదం ఇవ్వడం జరిగిందని, మిగతా 92 మంది భవన యజమానులకు భవనములను 100 అడుగులు విస్తరణకు గాను ల్యాండ్ ఎక్విజిషన్ ప్రకారం 100 అడుగుల విస్తరణ జరుగుతుందని తెలిపారు. 107 మంది భవన యజమానులు టీడీఆర్ బాండ్ల కు ఆమోదం తెలిపారని వారికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. మెయిన్ రోడ్డు విస్తరణలో భవనాలు కోల్పోతున్న మిగతా 92 మంది భవన యజమానులకు సంబంధించి 100 అడుగులు విస్తరణకు గాను భూ సేకరణ చట్టం ద్వారా 100 అడుగులు విస్తరణ చేయుటకు బాధితులకు చట్ట ప్రకారం నష్టపరిహారం ఇచ్చేందుకు అనుమతులు జారీ చేస్తూ ప్రభుత్వం జీవో ఇవ్వడం జరిగిందన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి - ఆరిలోవ :అంతర్జాతీయ పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11వ వార్డు గాంధీనగర్‌లో మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. మహిళలు తమ ఇళ్లలో తయారు చేసిన పౌష్టికాహార వంటకాలను తీసుకొచ్చి ప్రదర్శనలో ఉంచారు. ఉత్తమ పోషక విలువలు కలిగిన ఆహారపదార్థాలను వండిన మహిళలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో తోటగరువు జెడిపిహెచ్‌ఎస్ హెచ్‌ఎం భవాని, మ్యాజిక్ బస్ ఇండియా సభ్యులు సి.హెచ్.సంతోషి, సాయి రామ్, యామ్మ పాల్గొన్నారు

తానా అంతర్జాతీయ కవి సమ్మేళనానికి 'పిళ్లా'

ప్రజాశక్తి- సీతమ్మధార : కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్యవేదిక ఈనెల 9న ఆన్‌లైన్‌లో నిర్వహించే అంతర్జాతీయ కవి సమ్మేళనానికి విశాఖపట్నానికి చెందిన ప్రముఖ కవి, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ గౌరవాధ్యక్షులు పిళ్లా వెంకటరమణమూర్తికి ప్రత్యేక ఆహ్వానితులుగా తానా ఆహ్వానించింది. తానా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో తనకు విశిష్టమైన స్థానాన్ని కల్పించడంపై తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర, సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పిళ్ళా వెంకట రమణమూర్తి శతాధిక కవితలు రాయడమే గాకుండా, వాగ్దేవి సాహితీ వేదిక, ముస్లిం రచయితల సంఘం, 'సేవ', అక్షర తోరణం, సాహితీ రస ప్రవంతి, అక్షర సేద్యం, మానస భారతి సాహిత్య వేదిక, ఉస్మానియా తెలుగు రచయితల సంఘం, విశాఖ సాహితి మొదలైన సాహితీ సంస్థలలో సభ్యునిగా ఉన్నారు.

ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు

ఎపిఐఐసి నిర్వాసిత రైతులకు భూపరిహారం చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని కణమాం పంచాయతీలో ఎపిఐఐసి ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ఇ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుచేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని వైసిపి ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, టిటిడి మాజీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం రైతుల నుంచి సేకరించిన భూములకు పరిహారం చెక్కులను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావులతో కలిసి రైతులకు రూ.28.65కోట్ల విలువైన చెక్కులను వైవి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాన్‌ఫోర్స్‌లో ఉన్న భూములకు సంబంధించి 70మంది రైతులకు కూడా త్వరలోనే పరిహారం అందజేస్తామని, ఆందోళన చెందవద్దన్నారు.

పలు సమస్యలపై వినతి

ఈ సందర్భంగా పది సమస్యలపై అధికారులు, నేతలకు స్థానికులు వినతిపత్రం అందించారు. నాన్‌ఫోర్స్‌లో ఉన్న 70మంది రైతులకు అలసత్వం చేయకుండా భూపరిహారం చెల్లించాలని, కణమాంలో ఎపిఐఐసి సేకరించిన భూమిలో సర్వేనెంబరు 50లో ఐదు ఎకరాలను భవిష్యత్ ప్రజాసామాజిక అవసరాలకు కేటాయించాలని, కొండపైనున్న భూములకు రైతులు వెళ్లడానికి వీలుగా రోడ్లు వేయాలని కణమాం వైసిపి నేతలు పినిశెట్టి సింహాచలం నాయుడు, సర్పంచ్ ఆబోతు అప్పలరాము, నేత చందవరపు కుమార్, గ్రామస్తులు వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంతో జాయింట్ కలెక్టర్ కె.విశ్వనాథన్, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, వైసిపి మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపిపి పాండ్రంకి శ్రీను, గండ్రెడ్డి శ్రీను, మణిశంకర్‌నాయుడు, వరహాలరాజు, శ్రీకాంత్, కుమార్ అప్పలరాజు పాల్గొన్నారు.



చెక్కు పంపిణీ చేస్తున్న వైవి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హార్ధిక శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని అనకాపల్లి

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి -గాజువాక: విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు .గొండు సీతారాం అన్నారు. గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం (జిప్సా) ఆధ్వర్యంలో పాత గాజువాకలో ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉపాధ్యాయులంతా సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది, నవ సమాజ నిర్మాణానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. జివిఎంసి గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం మాట్లాడుతూ దేశభవిష్యత్ నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుందన్న సర్వేపల్లి మాటలు ఉపాధ్యాయులకు ఆదర్శం కావాలన్నారు. వైసిపి గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి. జిప్సాకు సొంత భవనం నిర్మాణానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. గాజువాక ఎంఇఒ ఎం.సునీత మాట్లాడుతూ, విద్యార్థులను సొంతబిడ్డలుగా భావించి, ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం వివిధ కరస్పాండెంట్లను సన్మానించారు. జిప్సా అధ్యక్షుడు పి.భాస్కర రావు, కార్యదర్శి బి.శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాసరావు, శోభన్‌బాబు, జగ్గారావు, రాము, సత్య, వాసుదేవరావు, విజయ్, జగన్, 100 పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు..

పాఠశాలల కరస్పాండెంట్లను సత్కరిస్తున్న జిప్సా పాలకవర్గం

మౌలిక వసతుల కల్పనకు కృషి

శంకుస్థాపన చేస్తున్న మేయర్, ఎంపి, కార్పొరేటర్

ప్రజాశక్తి - ఆరిలోవ : నగరంలో మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. బుధవారం 12వ వార్డు దుర్గానగర్‌లో రూ.13లక్షలతో సిసి డ్రైనేజీ పనులకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపి ఎంవివి సత్యనారాయణ, కార్పొరేటర్ అక్కరమాని రోహిణిలతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మేయర్, ఎంపీ మాట్లాడుతూ, జివిఎంసి, ఎంపీ ల్యాడ్ నిధులతో నగరాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జివిఎంసి ఇఇ సుధాకర్, డిఇఇ ప్రసాదు, వార్డు వైసిపి నేతలు సత్తి మందారెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, పిఐ బాలరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా।। కె.ఉషాకుమారి
పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు, సబ్బవరం
ప్రాంతీయ పశు సంవర్ధకశాఖ - సబ్బవరం మండలం, అనకాపల్లి.

8న న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని హాయ్‌పూర్ కోర్టులో ఈ నెల 4న న్యాయవాదులపై పోలీసుల దాష్టీకాన్ని నిరసిస్తూ ఈనెల 8న విశాఖ న్యాయవాదులంతా కోర్టుల విధులను బహిష్కరిస్తున్నట్లు విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చింతపల్లి రాంబాబు తెలిపారు. బుధవారం సంఘం కార్యదర్శి పైలా శ్రీనివాసరావు ఒక ప్రకటన జారీ చేశారు. కోర్టులోనే న్యాయవాదులపై అక్కడి పోలీసులు లాఠీఛార్జి, దమనకాండకు పాల్పడ్డారని దీనికి సంఘీభావంగా ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ఈనెల 8న విధులను బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎం.శ్రీనివాసరావు
APO, NREGS
సబ్బవరం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హార్ధిక శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని అనకాపల్లి

వి.వి.రమణమ్మ అధ్యక్షులు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బి.రమణమ్మ పెదగొల్లలపాలెం, సెక్టారు లీడరు
ఆర్.శివరామలక్ష్మి సబ్బవరం, సెక్టారు లీడరు
డి.పుష్పావతి గుల్లేపల్లి, సెక్టారు లీడరు
ఎస్.జగదీశ్వరి బంగారమ్మపాలెం, సెక్టారు లీడరు
అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్
(సిఐటియు అనుబంధం)
సబ్బవరం మండలం, విశాఖపట్నం జిల్లా.

అనురాధకు ఎయు డాక్టరేట్

ఎయు విసి నుంచి డాక్టరేట్ అందుకుంటున్న అనురాధ

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎయు డాక్టరేట్ పొందిన స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల సీనియర్ లెక్చరర్ చల్లా అనురాధను బుధవారం కాలేజీలో ప్రిన్సిపల్, శాఖాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఎయు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో ప్రొఫెసర్ ఎం ఉమాదేవి, ప్రొఫెసర్ కృష్ణమోహన్ పర్యవేక్షణలో 'మత్యకారరంగంలో సుస్థిర అభివృద్ధి వ్యూహాలు' అంశంపై పరిశోధన చేసి సమర్పించిన థీసెస్‌కు అనురాధకు డాక్టరేట్ లభించింది. ఎయు విసి ఆచార్య ప్రసాదరెడ్డి నుంచి డాక్టరేట్‌ను అనురాధ స్వీకరించారు.

సంక్షేమ పథకాలతో లబ్ధిదారులకు మేలు

మంత్రి అమర్‌నాథ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నేత తరుణ్

ప్రజాశక్తి- అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు నింపాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. స్థానిక అంజయ్య కాలనీలో బుధవారం పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. వైజాగ్ నుంచి సుంకరమెట్ట జంక్షన్ వరకు 342.60 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, సుంకరమెట్ట జంక్షన్ నుంచి శారదా బ్రిడ్జి వరకు 361 లక్షల రూపాయలతో నిర్మించనున్న తారు రోడ్డు, సెంట్రల్ మెరీడియన్, ఫుట్ పాత్ నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ సత్యవతి, ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, నూకాంబిక ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పలక రవి, సకల గోవిందు, ఎంపీపీ గొర్లి సూరిబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

అనకాపల్లి : అనకాపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గొర్లి తరుణ్ బుధవారం గాంధీనగరం అంజయ్య కాలనీలో పర్యటించిన మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనకాపల్లిలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి కళాశాల మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు.

నేటి నుంచి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ తెలిపారు. నూకాంబిక ఆలయంలో బుధవారం ఆలయ కార్యనిర్వహణ అధికారి బండారు ప్రసాద్, కమిటీ సభ్యులు మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో చర్చించిన మేరకు కొత్త అమావాస్య లోపు ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు తీర్మానించారు. ఈలోగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అమ్మవారి మూలవిరాట్ దర్శనాన్ని తాత్కాలికంగా నిలిపివేసి, అమ్మవారి బాలాలయంలో భక్తులకు దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కంటపల్లి శోభ వెంకటరావు, పీల లక్ష్మి శ్రీనివాసరావు, పాము అనురాధ సన్ని బాబు, మల్లవరపు ఈశ్వరరావు, ఆడారి ఉమా చంద్ర మహేశ్వరి శ్రీను, బుద్ధ నరసింహారాజు, గొల్లవిల్లి నరసింగరావు, కొండూరు రవీంద్ర, ఎక్స్ అఫీషియో మెంబర్ ఎనమండ్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవిఆర్ సేవల రూట్ మ్యాప్ కరపత్రం విడుదల

ప్రజాశక్తి-అనకాపల్లి : ముత్యాల వెంకటేశ్వరరావు కుటుంబం ఇప్పటికే చేసిన, భవిష్యత్‌లో చేయబోయే సేవా కార్యక్రమాలకు సంబంధించిన రూట్ మ్యాప్‌తో కూడిన కరపత్రాన్ని స్థానిక నరసింగరావుపేట ఎంవిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో బుధవారం ఎంవిఆర్ తనయుడు ముత్యాల సతీష్ (సంజయ్) విడుదల చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఎలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో గత రెండేళ్లుగా విస్తృతంగా ప్రతి గ్రామంలోనూ సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్న ముత్యాల వెంకటేశ్వరరావుకు ఈ రెండు నియోజకవర్గాలలో సామాజిక తోడ్పాటుతో పాటు బడుగు బలహీన వర్గాలు మద్దతు ఉండటంతో వీటిపై దృష్టి సారించినట్టు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముత్యాల ఫ్యామిలీని ప్రజాప్రతినిధిగా పంపేందుకు ప్రజలు కూడా సంసిద్ధులుగా ఉన్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

రూట్ మ్యాప్ కరపత్రం విడుదల చేస్తున్న సతీష్ తదితరులు

అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం
అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
మండలంలోని వరిపంట గాని మరియు ఏ ఇతర పంటలు సాగు చేసే రైతులు
రైతు భరోసా కేంద్రంలో ఈ పంట నమోదు చేసుకోవాలి.
పోతల సత్యనారాయణ
అగ్రికల్చర్ ఆఫీసర్- వ్యవసాయశాఖ, సబ్బవరం మండలం, అనకాపల్లి జిల్లా.
మరియు సిబ్బంది

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ
సాధికారిత అధికారిణి మరియు కార్యాలయ సిబ్బంది
I.C.D.S, అనకాపల్లి జిల్లా

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా.
BNR

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతీ అక్షరం - ప్రజల పక్షం అనే నినాదంతో దినదినాభివృద్ధి
చెందుతూ, 43వ వసంతంలోకి అడుగు పెడుతున్న
శుభ సందర్భంగా ఇవియే హృదయపూర్వక శుభాకాంక్షలు
వ్యవసాయ మార్కెట్ కమిటీ
మరియు సిబ్బంది
ఎన్.టి.ఆర్. మార్కెట్ యార్డు, అనకాపల్లి.అనకాపల్లి జిల్లా

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో
దిన దినదినాభివృద్ధి చెందుతూ
43వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా హృదయపూర్వక
శుభాకాంక్షలతో...
కమీషనర్ మరియు సిబ్బంది
యలమంచిలి
మున్సిపల్ కార్యాలయం
అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
దిన దినదినాభివృద్ధి చెందుతూ
43వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలతో...
ప్రజాశక్తి
అభిమాని, సబ్బవరం
MRO

8న నాతవరంలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ నెల 8న నాతవరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరవుతారని, మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి -అచ్యుతాపురం : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు మంజూరు చేసిన నిధులతో తిమ్మరాజుపేట గ్రామంలో డ్రైనేజీల నిర్మాణ పనులను బుధవారం గ్రామ సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి బాపు నాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భీశెట్టి రాము, వైసిపి నాయకులు కోన లచ్చన్న నాయుడు, ఆడారి కృష్ణ, అర్జున్, అనంత, ఎస్.మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దిశెట్టి పూజ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని భరణికం పంచాయితీ సర్పంచ్ పెద్దిశెట్టి పూజ శేఖర్ జన్మదిన వేడుకలు ఆ గ్రామ సచివాలయం ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి, ఫోటో ఫ్రేమ్‌ను అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దిశెట్టి శేఖర్ రాజకీయంగా ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, వైసిపి నాయకులు చుక్క రామునాయుడు, కోన రామరావు, వెన్నెల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని భరణికం పంచాయతీలో సుమారు 25 లక్షల రూపాయలు ఎన్ఆర్ఇజిఇఎస్ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, భరణికం సర్పంచ్ పెద్దిశెట్టి పూజ శేఖర్, వైసిపి నాయకులు చుక్క రాము నాయుడు, కోన రామరావు, వెన్నెల సన్యాసిరావు, ఎంపీడీఓ హేమసుందరరావు, పిఆర్ ఎఇ గండి రామారావు, తహసీల్దార్ కనకరావు పాల్గొన్నారు.

సిసి కెమెరాలు ప్రారంభం

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని బయ్యవరం గ్రామంలో నేరాలు అదుపు కోసం ఏర్పాటు చేసిన 33 సిసి కెమెరాలను రాష్ట్ర మంత్రి గుడివాడ అమరనాథ్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఆదినారాయణ రెడ్డి, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్‌రాజు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం

ప్రజాశక్తి- అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 200 రోజులుగా ప్రశాంతంగా జరుగుతున్న నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం తాడేరులో వైసిపి శ్రేణులు పోలీసులతో కలిసి వచ్చి కర్రలతో దాడి చేయడం అమానుషమని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక వైసిపి మూకలు పాదయాత్ర క్యాంపు కార్యాలయాలపై దాడి చేశారని ఆరోపించారు. పోలీసులు టిడిపి శ్రేణులపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు ధనాల విష్ణు చౌదరి, కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, సాలాపు నాయుడు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణం ప్రారంభం

ప్రజాశక్తి - యలమంచిలి : స్థానిక పరమేశ్వరి థియేటర్ జంక్షన్ నుంచి కొత్తపేటకు వెళ్లే రోడ్డులో రూ.1.70 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో కల్వర్టు నిర్మాణాన్ని బుధవారం చేపట్టారు. కల్వర్టు పనులు పూర్తికాక నెల రోజులుగా రాక పోకలు నిలిచి పోయాయి. ఒక్క రోజులోనే పనులు పూర్తిచేసేలా కాంట్రాక్టరు ఏర్పాట్లు చేయడంతో ప్రయాణికులు, ఆ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాస్త ఆలస్యమైనా పనులు చేపట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎఫ్ఎం సర్టిఫికెట్ కోసం ఎదురుచూపులు

మంచం మీద ఉన్న వృద్ధురాలు గౌరమ్మ

- 'జగనన్న సురక్ష'లో దరఖాస్తు
- మంజూరు చేయని అధికారులు
- చావు బతుకుల మధ్య వృద్ధురాలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

ఈ ఫొటోలో మంచంపైన ఉన్న వృద్ధురాలి పేరు కల్లపల్లి గౌరమ్మ. బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామంలో ఆమె నివసిస్తుంది. వృద్ధాప్యం, అనారోగ్యంతో గౌరమ్మ కొంతకాలంగా మంచానికే పరిమితమైంది. నా అనే వారు ఎవరూ లేరు. ఇరుగు పొరుగు వారి పెట్టింది తింటూ కాలం గడుపుతుంది. గతంలో గౌరమ్మ, ఆమె అక్క నాగులపల్లి సత్యవతి ఇద్దరూ కలిసి జీవిస్తూ ఉండేవారు. కొద్ది రోజుల క్రితం సత్యవతి అనారోగ్యంతో మృతి చెందారు. సత్యవతి పేరుతో రాజాం కెనరా బ్యాంకులో రూ.15 వేలు నగదు ఉంది. ఆ డబ్బులు తీసి వైద్యం చేయించుకోవడానికి గౌరమ్మ బ్యాంకు అధికారులను సంప్రదించారు. అయితే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ (ఎఫ్ఎంసి) కావాలని బ్యాంకు అధికారులు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎఫ్ఎంసి సర్టిఫికెట్ కోసం రాజాం గ్రామ సచివాలయంలో జులై 1వ తేదీన గౌరమ్మ దరఖాస్తు చేసుకుంది. ఎఫ్ఎంసి దరఖాస్తు నెంబర్ 230701339927గా సచివాలయ సిబ్బంది నమోదు చేశారు. కాని రెండు నెలలు దాటినా నేటికీ ఎఫ్ఎంసి సర్టిఫికెట్ అధికారులు మంజూరు చేయలేదు. వృద్ధురాలికి సర్టిఫికెట్ అందలేదు. జగనన్న సురక్ష పథకం కేవలం ప్రచారానికే పరిమితం తప్ప ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడలేదని దీనిని బట్టి స్పష్టమవుతుంది. కొద్ది రోజులుగా గౌరమ్మ మంచానికే పరిమితమై చావు బతుకుల మధ్య ఉంది. తన సోదరి పేరుతో ఉన్న నగదను తీసుకోవడానికి సర్టిఫికెట్‌ను మంజూరు చేసే విధంగా అధికారులకు తెలియజేయాలని తనకు కనిపించిన ప్రతి ఒక్కరినీ గైరమ్మ వేడుకుంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎఫ్ఎంసి సర్టిఫికెట్ వెంటనే మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అత్యాచార యత్నం నిందితుడిని అరెస్టు చేయాలని ఆందోళన

కేసును తాత్సారం చేస్తున్న డిఎస్‌పిపై చర్యకు డిమాండ్

ప్రజాశక్తి-చోడవరం

దళిత సంఘం మహిళా నాయకురాలపై అత్యాచార యత్నానికి ప్రయత్నించిన నిందితుడిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, కేసును తాత్సారం చేస్తున్న డీఎస్పీపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా నాయకులు సింహాద్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు నెలల క్రితం వెంకయ్యగారుపేటలో నివాసముంటున్న దళిత మహిళా నాయకురాలపై అదే గ్రామానికి చెందిన పెత్తందారి వర్గానికి చెందిన ఓ యువకుడు అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న ఆమె వద్దకు వెళ్లి కత్తి చూపించి అఘాయిత్యానికి ప్రయత్నించాడు. ఇది గమనించిన ఆమె కేకలు వేయడంతో నిందితుడు పరారయ్యాడు. ఈ నేపథ్యంలో అప్పట్లోనే బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితునిపై అట్రాసిటీ కేసు నమోదు చేసినా నేటికీ అనకాపల్లి డిఎస్‌పి సుబ్బరాజు నిందితున్ని అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు వేచలపు ప్రకాష్, గాతాడ అప్పారావు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల్లో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకర్రావు పిలుపునిచ్చారు. మండలంలోని తిమ్మరాజుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం సిపిఎం ఎలమంచిలి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల చైతన్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ దేశంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానంటాయని, సామాన్యులు బతకలేని స్థితి నెలకొందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దేశంలో మతోన్మాదం, అశాంతి నెలకొల్పుతున్న విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా ప్రజలు ఉధృతంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పోరాటాలు మరింత ఉధృత స్థాయిలో నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. సిపిఎం మండల కన్వీనర్ ఆర్.రాము, తిమ్మరాజుపేట గ్రామ ఉప సర్పంచ్ భీశెట్టి రాము మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు, రాంబిల్లి మండల కన్వీనర్ ఆర్.దేముడు నాయుడు, నాయకులు రామునాయుడు, ఆళ్ల మహేశ్వరరావు, ఎస్ బ్రహ్మాజీ, ఆర్ సోమునాయుడు, ఎన్.నారాయణ, కార్యకర్తలు, సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

7న జోడో యాత్ర సంఘీభావ ప్రదర్శన

ప్రజాశక్తి-అనకాపల్లి : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన జోడో యాత్రకు ఏడాది పూర్తవున్న సందర్భంగా ఈ నెల 7న అనకాపల్లిలో సంఘీభావ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కవరపు రామారావు తెలిపారు. బుధవారం స్థానిక గాంధీనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో పాదయాత్ర దేశ ప్రజలను ఉత్తేజపరచిందన్నారు. అనకాపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న ప్రదర్శనకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పిసిసి ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాసరావు, నాయకులు ఐఆర్.గంగాధర్, రాహుల్ పాల్గొన్నారు

ప్రకృతి వ్యవసాయాన్ని దేశమంతా విస్తరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రకృతి వ్యవసాయాన్ని దేశమంతా విస్తరించాల్సిన అవసరం ఉందని ఈడెన్ బర్గ్ ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ లిండ్సాయ్ జాక్స్ తెలిపారు. స్థానిక జిల్లా ప్రకృతి వ్యవసాయ (ఏపీ సీఎన్ ఎఫ్) కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పనిచేస్తున్న ఐసిఆర్‌పిలు చేస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిపిఎం లచ్చన్న, అడిషనల్ డీపీఎం ఆర్‌వి స్వామి నాయుడు, గోవింద్, చిన్నా, అప్పలరాజు, వర్మ, శ్యామల, రామ్ గోవింద్, ఐసిఆర్పిలు పాల్గొన్నారు.

మృతి చెందిన ఆవు వద్ద బాధిత రైతు ఎర్రినాయుడు తదితరులు

పిడుగుపాటుకు ఆవు మృతి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ఎం.అలమండ గ్రామంలో బుధవారం పిడుగు పడి ఆ గ్రామానికి చెందిన పెంటకోట ఎర్రినాయుడుకు చెందిన పాడి ఆవు అక్కడికక్కడే మతి చెందిది. దీంతో ఆ కుటుంబం కన్నీటి పర్యంతమై బోరున విలపించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి శంకర్, పశువైద్యాధికారులకు ఫోన్ చేసి విషయం తెలియజేశారు. బాధిత రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ ఆవును ఇటీవల లక్ష రూపాయలకు కొనుగోలు చేసినట్లు బాధితుడు ఎర్రినాయుడు తెలిపారు.

మండపం నిర్మాణానికి రూ.1.50 లక్షలు విరాళం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం శివారు బంగారయ్యపేట గ్రామంలో వినాయక చవితి, దుర్గాష్టమి, గౌరీ పరమేశ్వరి ఉత్సవాలు జరుపుకునేందుకు మండపం నిర్మాణానికి తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు లక్షా 50 వేలు రూపాయలు విరాళం అందజేశారు. మండపం నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన బుధవారం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం సర్పంచ్ రెల్లి నాగయమ్మ, ఉప సర్పంచ్ పుర్రె లక్ష్మి, టిడిపి నాయకులు ఉగ్గిన రమణమూర్తి, నైనంశెట్టి రమణారావు, ఉల్లింగల రమేష్, జెర్రిపోతల నూకి నాయుడు ఇతర నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సత్కారం

ప్రజాశక్తి-చోడవరం : జర్నలిస్టు డే సందర్భంగా వాసవి యూత్ ఏ శ్రీనివాసరావు టీం ఆధ్వర్యంలో చోడవరం జర్నలిస్ట్ ఫోరం సభ్యులను స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం సత్కరించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అశోక్, యూత్ క్లబ్ అధ్యక్షులు కొల్లూరు మణికుమార్, కార్యదర్శి కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, వాసవి క్లబ్ ప్రతినిధులు కలగర్ల శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలక మైనదని ఎస్సై మహమ్మద్ ఆలీ పేర్కొన్నారు. స్థానిక సహకార సంఘం ఫంక్షన్ హాల్‌లో జాతీయ విలేకరుల దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎస్సై మహమ్మద్ ఆలీనీ ప్రెస్ క్లబ్ సభ్యులు సాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మల్ల రాము, ఆడారి మహేష్, జల్లేపల్లి కృష్ణ, శరగడం సీతారాం, దాడి రమణబాబు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, జర్నలిస్టులను నెంబర్ 2 పాఠశాల వద్ద సన్మానం చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు కొర్రుపోలు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు స్వర్ణ కుమారి, శేషు కుమారి, నేమాలి రమణాజీ, కృష్ణ ప్రసాద్‌కు శాలువా కప్పి మెమోంట్ అందజేశారు. కార్యక్రమంలో జె నూకరాజు, సందీప్ పాల్గొన్నారు.

కలెక్టరేట్, విశాఖ : ప్రతిక్షణం సమాజ సేవలో జర్నలిస్టుల ఉంటారని 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. జర్నలిస్ట్ డే వేడుకలను అల్లిపురంలోని డాక్టర్ కందుల నాగరాజు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల కృషి మరువలేనిదన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిరణ్ ప్రసాద్, నాగలక్ష్మి, నందితారావు, లుక్స్ గణేష్, ప్రణీత్, అనిల్, సతీష్, కందుల నళినీదేవి, కందుల బద్రీనాథ్, కేదారినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై గడ్డికోసే యంత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : 40 శాతం రాయితీపై ప్రభుత్వం గడ్డి కోసే యంత్రాలను అందిస్తుందని పశువైద్యాధికారి డాక్టర్ అల్ఫోన్స తెలిపారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం ఐదుగురు రైతులకు 2హెచ్‌పి మోటర్ సామర్థ్యం ఉన్న గడ్డి కోసే యంత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కరణం శ్యాంసీన్, వైసిపి నాయకులు అద్దేపల్లి శ్రీను, రైతులు పాల్గొన్నారు

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని వేంపాడు, ఉద్దండపురం, జానకయ్యపేట, పెదదొడ్డిగల్లు తదితర గ్రామాల్లో శ్రీకృష్ణుని ఆలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాలను పూల అలంకరణతో అందంగా ముస్తాబు చేశారు.

వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

ఉపమాక వెంకన్న ఆలయ క్షేత్రపాలకుడు, నారద మహాముని ప్రతిష్టితమైన వేణుగోపాల స్వామి సన్నిధిలో గురువారం సాయంత్రం నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలిపారు.శుక్రవారం సాయంత్రం గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను పల్లకిలో తిరువీధి సేవ నిర్వహిస్తామన్నారు.

కోటవురట్ల: మండలంలో పలు గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎక్కువ జామున భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగాపురం గ్రామంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

ఎస్.రాయవరం:కొనవానిపాలెం గ్రామంలో శ్రీ కృష్ణ వేడుకలు 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కోన అప్పలరాజు తెలిపారు. ఆలయంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పూజలు చేశారు. కొత్త పోలవరంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలో షిరిడి సాయిబాబా ఆలయంలో స్వామివారికి పూజలు చేశారు.

కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట, దొండపూడి గ్రామాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ అలంకరంతో తీర్చిదిద్దారు. కొత్తకోటలో కృష్ణుడి గుడికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కొత్తకోట జడ్పీ హైస్కూల్ లో ముందుగానే కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థినిలు వేసిన గోపికమ్మ వేశాలు పలువురిని ఆకర్షించాయి.

పద్మనాభం: మండలంలోని వెంకటాపురం, మద్ది గ్రామాల్లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణుడు విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.

ఆనందపురం : వెల్లంకి సుబ్బరామిరెడ్డి కల్యాణమండపంలో శ్రీసరస్వతి విద్యా విహార ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ వేషధారణ పోటీలు ఆకట్టుకున్నాయి. మూడు కేటగిరీలుగా విద్యార్థులను విభజించి, ఉత్తమ వేషధారణలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఉప్పాడ అప్పారావు, పివివి. ప్రసాదరావు పట్నాయక్, ఎంపిటిసి పడాల అప్పలనాయుడు, రాష్ట్రఉపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షులు కె. శివ ప్రసాదరావు ఏలూరు ధర్మవతి పాల్గొన్నారు. గుడిలోవ శ్రీ సరస్వతి విద్యా విహారలో జరిగిన వేడుకల్లో జాతీయ ప్రణాళికా సంఘం సభ్యులు దూసి రామకృష్ణారావు, తగరపువలస యుహెచ్‌సి వైద్యాధికారిడాక్టర్ సుస్మిత, ప్రకృతి స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, కేంద్ర సెన్సార్ బోర్డు ఫిలిం సర్టిఫికెట్ కమిటీ సభ్యులు, గేయ రచయిత ఐనాడ దుర్గా ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు గంభీరం ఐఐఎం సమీపంలో హరేకృష్ణ మూమెంట్ అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు.

చిట్టివలస శారదా స్కూల్‌లో వేడుకలు

తగరపువలస: చిట్టి వలస జ్యూట్ మిల్లు రామాలయం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో విద్యార్థులు శ్రీకృష్ణ వేషధారణలు ఆకట్టుకున్నాయి.

చిట్టివలస శారద పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో విద్యార్థుల వేషధారణలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి.అనుపమ, జ్యోతిర్మయి, కరస్పాండెంట్ ఎస్ఎ చంద్రమౌళి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

ఎంవిపి కాలనీ : బీచ్ రోడ్డులోని ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్లో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యాన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై మాట్లాడారు.

యలమంచిలి : స్థానిక గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో కొత్తపేట శ్రీసీతారామస్వామి ఆలయంలో ఎస్‌పివి సోమయాజులు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుగులు జరిగాయి. భక్తులు చేపట్టిన కోలాటం పలువుర్ని అలరించింది. ఉట్టి సంబరం జరిగింది.

దేవరాపల్లి : మండల కేంద్రంలోని గొల్లపేట కృష్ణుడి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఉషోదయ కాన్వెంట్ స్కూల్లో విద్యార్థులు కృష్ణుడు గోపికల వేషధారణతో వేడుకలు జరిగాయి.

కూర్మన్నపాలెం: కూర్మన్నపాలెంలోని న్యూహారిజన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో హాజరయ్యారు. ప్రిన్సిపల్ యు.కాశీదేముడు ఆధ్వర్యాన విద్యార్థులు ఉట్టికొట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉట్టికొట్టే సంబరాల్లో విద్యార్థులతో ప్రిన్సిపల్ కాశీదేముడు

మాట్లాడుతున్న ఉప తహశీల్దార్

ఓటర్ సర్వేపై త్వరితంగా ఆన్‌లైన్

ప్రజాశక్తి-కోటవురట్ల:గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించిన ఓటరు సర్వే పై ఆన్లైన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఉప తహసిల్దార్ సోమశేఖర్ సూచించారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 52 బూత్ కేంద్రాలలో సర్వే శత శాతం పూర్తయిందని, వచ్చిన దరఖాస్తులపై సమగ్ర విచారణ చేపట్టి ఆన్లైన్ చేయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 24 వరకు సమయం ఉన్నందున లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని బిఎల్ఓలకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉర్ధవరావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

ఆలయ ముఖం ద్వారం తొలగించొద్దు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: రోడ్డు విస్తరణలో భాగంగా అబీద్ సెంటర్‌లో అయ్యప్ప స్వామి దేవాలయం ముఖద్వారాన్ని తొలగించవద్దని ఆలయ కమిటీ సభ్యులు స్థానిక మున్సిపల్ కమిషనర్ కనకారావుకు, ఏఎస్‌పి అది రాజ్ సింగ్ రాణా, టౌన్ సిఐ గణేష్‌లకు బుధవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ ముఖద్వారాన్ని తొలగిస్తే అమ్మవారి విగ్రహాన్ని తొలగించాల్సి వస్తుందని, దీంతో భక్తుల మనోభావాలకు భంగం కలిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అత్యుత్సా హంతో అయ్యప్ప స్వామి ఆలయాన్ని తొలగించడం మంచిది కాదన్నారు. ఆలయంలో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని తొలగించాలంటే అనేక సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ చింతకాయల రాజేష్, ధనిమిరెడ్డి మధు, గోవింద పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న సుబ్బలక్ష్మి

సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: స్థానిక 24వ వార్డు నూకాలమ్మ తల్లి గుడి నుండి సిసి రోడ్డు పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇటీవల జరిగిన గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల వినతి మేరకు శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ ఈ రోడ్డు కు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు ఏకా శివ, మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడు దనిమిరెడ్డి ప్రసాద్, కొణతాల వరలక్ష్మి, జాన్, వార్డు వాలంటీర్స్ పాల్గొన్నారు.

'యువగళం' శ్రేణులపై దాడి తగదు : పైలా

ప్రజాశక్తి- చీడికాడ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో యువగళం శ్రేణులపై దాడి చేసి అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం వైసిపి దిగజారుడు తనానికి నిదర్శనమని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు విమర్శించారు. మండలంలోని చుక్కపల్లి గ్రామంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, యువగళం పాదయాత్రకు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన వస్తుందని, దీన్ని వైసిపి తట్టుకోలేక ఇలాంటి దాడులకు పాల్పడు తుందని ఆరోపించారు.ఇటువంటి దమనకాండలతో యువగళాన్ని, తెలుగుదేశం పార్టీని అడ్డుకోలేరని చెప్పారు. దాడి ఘటనలో టీడీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమన్నారు. కొందరు పోలీసు అధికారులు వైసీపీ నేతలకు సహకరిస్తూ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా తయారయ్యారని తెలిపారు.ఇలాంటి అరాచకాలను ప్రజలు గుర్తించారని, వైసిపికి స్వస్తి పలికే రోజులు త్వరలోనే వస్తుందని పైలా అన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జులు రెడ్డి సన్యాసినాయుడు, పేరపు కొండబాబు, చుక్కపల్లి గ్రామ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ పేరపు అప్పారావు, మురుకుటి భోగి నాయుడు, చెట్టుపల్లి సర్పంచ్ గొర్లె గణేష్, రెడ్డి రాము,శరగడం శివ, జాజిమొగ్గల ప్రసాద్, పాతాళం సత్యారావు, పాతాళం గణేష్, కాకర ముసిలి నాయుడు, సేనాపతి జగ్గారావు, విస్సారపు దుర్గారావు, తాటికొండ దేముడు నాయుడు, గట్టెడి కొండల రావు, రాపేటి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నేతలు

పనులు ప్రారంభిస్తున్న నాయకులు

తాగునీటి పథకం పనులు ప్రారంభం

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం టి. అర్జాపురం, చిలకవానిపాలెం గ్రామాలకు త్వరలో తాగునీటి సమస్య తీరనుంది. ఆ గ్రామాలలో గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని వైస్ ఎంపీపీ భవాని ప్రసాద్, మాజీ సర్పంచ్ సన్యాసినాయుడు, గ్రామపెద్దలు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన స్పందించి జల జీవన్ మిషన్ పథకంలో నిధులు మంజూరు చేయించారు. టి. అర్జాపురం గ్రామంలో 1.30లక్షల లీటర్ల సామర్థ్యం గల రక్షిత పథకం నిర్మించారు. తాజాగా చిలకవానిపాలెం గ్రామంలో కూడా తాగునీటి ఎద్దడి నివారణకు 30వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకుకు నిధులు మంజూరు కావడంతో బుధవారం ఆ పనులకు వైస్ ఎంపీపీ భవాని ప్రసాద్, ఎంపీటీసీ అప్పలనాయుడు, పలువురు గ్రామనాయకులు భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎం.పేరినాయుడు, అద్దేపల్లి రమేష్ నాయుడు, రాజాన రామునాయుడు, వార్డ్ మెంబెర్ జి.రామారావు ఇల్లపు రాము, మత్స అర్జున, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి-చీడికాడ: కృష్ణాష్టమి సందర్భంగా మండలంలోని చుక్కపల్లి గ్రామంలో ఆలయంలో టిడిపి మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు పూజలు నిర్వహించారు.గ్రామం లో నిర్వహిస్తున్న అన్నసంతర్పణ, సాంస్కృతిక కార్యక్రమాలకు తనవంతుగా రూ.10000లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం గ్రామ పార్టీ అధ్యక్షులు పేరపు అప్పారావు, మురుకుటి భోగినాయుడు, క్లస్టర్ ఇంచార్జి రెడ్డి సన్యాసి నాయుడు, రెడ్డి రాము పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న పైలా ప్రసాద రావు

గ్రామాల్లో భారీ వర్షం

కోటవురట్లలో నిలిచిన నీరు

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలో బుధవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. దాదాపు నెల రోజులుగా కురవని వర్షం బుధవారం కురియడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా వేసవిని తలపించిన ఎండ వేడిమికి అల్లాడిన ప్రజలు వర్షంతో కాస్త ఉపశమనం లభించింది. ప్రస్తుతం కురిసిన వర్షంతో వరి పంటకు ఎంతో మేలు జరుగుతుందని, అదేవిధంగా కొన్నిచోట్ల నాట్లు వేసుకునేందుకు అవకాశం ఉంటుందని రైతులు తెలిపారు.ఆరు పంటలకు కూడా ఈ వర్షం ఉపకరిస్తుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షానికి మండల కేంద్రంలో రహదారులు జలమయమయ్యాయి. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద ప్రధాన రహదారిపై నీరు నిలిచి పోయింది.

బుచ్చయ్యపేట : అల్పపీడనం ప్రభావంతో బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. దిబిడి, బుచ్చయ్యపేట, కందిపూడి, పోలేపల్లి, రాజాం, సీతయ్యపేట, తురకలపూడి, గుణెంపూడి, పెదపూడి, కొండపాలెం, కేపీ అగ్రహారం, గ్రామాల్లో భారీ వర్షానికి పొలాలు నీటిమునిగాయి. కొంతకాలంగా నీరు లేక వరి నాట్లు అడపాదపాగానే సాగుతున్నాయి.

దేవరాపల్లి : దేవరాపల్లి పరిసర ప్రాంతాల్లో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు తీవ్రంగా ఎండ కాసింది. రెండు గంటల సమయంలో ఒకేసారి వాతావరణం మారి ఉరుములు మెరుపులతో సుమారు గంటసేపు వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

మంత్రి సురేష్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

యుటిఎఫ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : ఒంగోలులో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ గురువులు కన్నా గూగుల్ మిన్న అని, ఉపాధ్యాయులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను యుటిఎఫ్ విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. తక్షణమే ఆ వ్యాఖ్యలను మంత్రి ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్ అంబేద్కర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

సెవెన్‌హిల్స్ కార్మికుల జీతాలు పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : నగరంలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్ కార్మికులు జీతాలు పెంచాలని, 15 రోజుల బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు మూడు రోజుల నుంచి నిరసన తెలియజేస్తున్నారు. సెవెన్ హిల్స్ హాస్పిటల్ హౌస్ కీపింగ్ కార్మికులకు ఐదేళ్ల నుంచి జీతాలు పెంచలేదని కార్మికులు సిహెచ్ నూకరాజు, సత్తిబాబు తెలిపారు. కనీసం బాకీ ఉన్న 15 రోజుల జీతాలు కూడా ఇవ్వలేదన్నారు. సిఐటియు ఆధ్వర్యాన రెండు నెలలకోసారి వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ యాజమాన్యంలో చలనం లేదు సరికదా, కొందరు సూపర్‌వైజర్లు బూతులు మాట్లాడటం, హింసించడం, మీ బతుకులంటే ఇదే అని పదే పదే సార్లు దెప్పిపొడవం చేస్తున్నారని, దీనికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు.

మొత్తం హౌస్ కీపింగ్ కార్మికులు 250 మంది బ్యాడ్జీలు ధరించి పనిచేస్తుండగా, వీరికి కొందరు సూపర్‌వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఒటి అసిస్టెంట్స్, డ్యూటీ డాక్టర్స్ మద్దతు ఇస్తున్నారు. ఆందోళనలో భాగంగా బుధవారం డ్యూటీ దిగిపోయిన కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపీకృష్ణ, రమణ, పుష్ప, పద్మ, రాము పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సెవెన్ హిల్స్ కార్మికులు

'కందుకూరి' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : జగదాంబ జంక్షన్‌లోని కందుకూరి బట్టల షాపులో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు సీనియర్ నాయకులు వై.రాజు డిమాండ్ చేశారు. బుధవారం కందుకూరి షాప్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కందుకూరి బట్టల షాపులో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, మానేసిన కార్మికులకు సెటిల్మెంట్ చేయడం లేదని, ఇది చట్ట విరుద్ధం అని పేర్కొన్నారు. కందుకూరి షాపింగ్ మాల్స్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయని, వారికి బట్టలు తయారుచేసే కర్మాగారాలు, జెన్నింగ్ మిల్స్, క్లాత్ నేయడం, కుట్టించడంతోపాటు రాష్ట్రంలో పెద్దపెద్ద నగరాలలో దుకాణాలు ఏర్పాటుచేసి భారీ ఎత్తున వ్యాపారం సాగిస్తున్నారని తెలిపారు. షాపులో పనిచేసే సిబ్బందికి మాత్రం కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. సర్వీసు రికార్డు, లీవ్ రూల్స్ పాటించడం లేదని, కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని విమర్శించారు. ప్రతి కార్మికుడూ కనీసం 10 నుంచి 12 గంటలకు పనిచేయాల్సి వస్తుందన్నారు. ఎక్కువ గంటలు పనిచేయించుకుంటున్నా సరిపడేంత జీతం ఇవ్వడంలేదన్నారు. చాలా కాలంగా ఇంక్రిమెంట్లు లేవని తెలిపారు. దీంతో ఎక్కువమంది విధులకు వెళ్లకుండా ఆగిపోతున్నారని పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు సీనియర్ నాయకుడు వై. రాజు డిమాండ్‌చేయడంతో యాజమాన్యం అంగీకరించింది. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకుడు ఎం.సుబ్బారావు, కె.నరసింగరావు, సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, ఎర్రిబాబు, మోహన్ పాల్గొన్నారు.

వస్త్రదుకాణం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SUMEDHA
VIDYANIKETHAN
Parawada, Visakhapatnam-531 021,
Ph : 9866149758, 9989397824
SALIENT FEATURES
- Well qualified dedicated and inspiring faculty.
- Well furnished class rooms.
- Comfort and hygienic atmosphere will always be ensured.
- Teacher student relation will be well defined.
- Ensuring comfortable transport facility.
- Sufficient premises of play ground was taken.
- Good infrastructure support.
Dr. K.Vijaya Lakshmi
(Principal / Correspondent)

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SSV EM SCHOOL
STRIVE FOR EXCELLENCE
SRI SAI VIDYA
NIKETAN
ENGLISH MEDIUM SCHOOL
GORLIVANIPALEM, PARAWADA,
VISAKHAPATNAM
FROM NURSERY TO 10th
S.RANGA RAO Director

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు శుభాకాంక్షలు
ఎన్.శ్రీనివాసరావు H.W.O.
ప్రభుత్వ బి.సి.బాలుర వసతి గృహం, రావలమ్మపాలెం
వి.గోపినాధరావు H.W.O.
ప్రభుత్వ బి.సి.బాలుర వసతి గృహం, మల్లునాయుడుపాలెం
సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం
సబ్బవరం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
సర్పంచ్, పాలకవర్గ సభ్యులు
మరియు సిబ్బంది
పంచాయితీ కార్యాలయం, సబ్బవరం
సబ్బవరం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో
పేద ప్రజల అభ్యున్నతికి అంకితమైన సేవలందిస్తూ,
అదే విధంగా ప్రజాశక్తి పత్రిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న
పత్రికాసంపాదకులు, ప్రతినిధులు, విలేకర్లు
మరియు సిబ్బందికి శుభాకాంక్షలు
డి.మోహన్‌రావు, సి.ఐ.,
అనకాపల్లి టౌన్ పోలీస్‌స్టేషన్
అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ మరియు సిబ్బంది
అనకాపల్లి మండలం, అనకాపల్లి జిల్లా

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో పేద ప్రజల అభ్యున్నతికి
అంకితమైన సేవలందిస్తూ, అదే విధంగా ప్రజాశక్తి పత్రిక అభివృద్ధికి
తోడ్పాటు అందిస్తున్న పత్రికా సంపాదకులు, ప్రతినిధులు, విలేకర్లు,
సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆర్.రవిప్రకాష్
అసిస్టెంట్ డైరెక్టర్, వ్యవసాయశాఖ,
యలమంచిలి, అనకాపల్లి జిల్లా.